క్లుప్తంగా

పెండింగ్ పనులను పూర్తి చేయండి



సి.బెళగల్‌లో రెవెన్యూ పనులపై సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ జయన్న

సి.బెళగల్: మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ పనులు పూర్తి చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ జయన్న అన్నారు. బుధవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, సిబ్బందితో రీసర్వే, ఇనామ్ భూముల గుర్తింపు పనులను నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల వారిగా జరుగుతున్న పనులను వీఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, వీఆర్వోలు, సర్వే సహాయకులు ఉన్నారు.

హెల్త్ ఎడ్యుకేటర్ మృతి



ఆదినారాయణ (ఫైల్)

సి.బెళగల్: సి.బెళగల్ పీహెచ్‌సీలో హెల్త్‌ఎడ్యుకేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆదినారాయణ (49) అనారోగ్యంతో మృతి చెందినట్లు పీహెచ్‌సీ వైద్యుడు మిథున్ రెడ్డి తెలిపారు. ఆదినారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో పలు ప్రాంతాలలో చికిత్స పొందుతున్నప్పటికీ కోలుకోలేక బుధవారం తెల్లవారుజామున కర్నూలులో మృతి చెందినట్లు డాక్టర్ తెలిపా రు. మండల అధికారులు, పీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బంది హెల్త్‌ఎడ్యుకేటర్ మృతికి సంతాపం తెలిపారు. మృతుడికి భార్య కల్యాణి, ఇద్దరు కుమారులు సంతానం ఉన్నారు.

పుస్తక పఠనంపై అవగాహన

పాణ్యం : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. గ్రంథాలయ అధికారి భాగ్యలక్ష్మీ పుస్తక పఠనం, పుస్తకాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉండి పుస్తకాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఓర్వకల్లు: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని లైబ్రేరియన్ కౌసల్య అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని నన్నూరు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తక పఠనం, డ్రగ్స్‌పై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల హెచ్‌ఎం ప్రాణేశ్‌కుమార్ పర్యవేక్షించారు.

సహకార బీమాను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు

ఓర్వకల్లు: సహకార సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కల్పించిన బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కృష్ణానగర్ సహకార సంఘం చీఫ్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఓర్వకల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద సహకార సమాఖ్యపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంఘం సీఈఓ మద్దిలేటి, సింగిల్ విండో చైర్మన్ బి.చంద్రశేఖర్‌రెడ్డి, సూపర్ వైజర్లు శ్రీనివాసులు, నాగరాజు, ఎఫ్‌ఎల్‌సీ మధు పాల్గొన్నారు.

రెక్కల కష్టం.. పంటకు జీవం



శనగ పంటలో దెంత పడుతున్న దంపతులు

కల్లూరు: పంట సాగుకు రెక్కల కష్టమే ఆధారమైంది. ఎద్దులతో పని చేయించుకోవాలంటే బాడుగలు ఎక్కువగా ఉండడంతో దంపతులే స్వయంగా దెంత పడుతూ పంటను కాపాడుకునేందుకు శ్రమిస్తున్నారు. కల్లూరు మండలం, బస్తిపాడు గ్రామానికి చెందిన దస్తగిరి దంపతులు లక్ష్మీపురం రోడ్డులోని నల్లరేగడి పొలంలో రెండెకరాల్లో శనగ పంటను సాగు చేశారు. ప్రస్తుతం పంట 30 రోజుల దశలో ఉంది. ఎద్దుల ద్వారా పొలంలో దెంత పట్టేందుకు బాడుగలు ఎక్కువగా ఉన్నాయని, ఇతరులకు పనికి వెళ్లే బదులు మూడు రోజుల్లో తామే సొంతంగా పని పూర్తి చేసుకుంటామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాడికి ఒక రోజుకు రూ.1800 చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ బాడుగ భరించలేని రైతు దంపతులు రెక్కల కష్టంతో పంటలో దెంత పడుతున్నారు. భర్త దెంతను తన బలన్ని ఉపయోగించి లాగుతుండగా భార్య కలుపు మొక్కలు వెళ్లతో సహా భూమి కలిసే విధంగా వత్తుతున్నారు. ఈ దృశ్యం బుధవారం సాక్షి కెమెరాకు చిక్కింది.





హుసేనాపురంలో పార్టీ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, పాణ్యంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఉసేన్‌బీ

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్
- చంద్రబాబు పాలన, ప్రస్తుత జగనన్న పాలనకు తేడా గమనించాలి
- కోడుమూరులో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం



కోడుమూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, నేతలు

కోడుమూరు రూరల్: గ్రామ సచివాలయాలు, వలంటరీ వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం కోడుమూరులోని గ్రామ సచివాలయం-4 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం జగన్ చేసిన మేలును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా 33 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగాను సచివాలయం పరిధిలో చేకూరిన లబ్ధి వివరాల బోర్డును అధికారులు, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నవరత్నాలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ.4లక్షల కోట్లకు పైగా నగదును ప్రజల ఖాతాల్లో నేరుగా జమచేసిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు.

ఓర్వలేక విమర్శలు..

ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తుంటే సోమరులను చేస్తున్నారని చంద్రబాబు, పవన్ కల్యాణ్, ఎల్లోమీడియాతో కలిసి ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలన, గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సాగించిన మోసపూరిత పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. తాను ప్రజలకు ఏమి చేస్తానో చెప్పకుండా తనకు ఇవే చివరి ఎన్నికలంటూ కల్లబొల్లి మాటలు చెబుతున్న చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పక్షాన ప్రజలంతా నిలబడి వచ్చే ఎన్నికల్లో అఖండమైన మెజార్టీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. కోడుమూరుకు శాశ్వ త నీటి పరిష్కారం కోసం ప్రభుత్వం రూ.25కోట్లు మంజూరు చేసిందని, త్వరలో పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ స్థానిక వైసీపీ నేతలతో కలిపి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ లాయర్ ప్రభాకర్, స్థానిక నేతలు మధుమోహన్‌రెడ్డి, అద్దుగల రాజశేఖర రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మధు, ఏకాంబరం, కర్ణ పాల్గొన్నారు.

సి.బెళగల్: మండలంలోని బురాన్‌దొడ్డి- 1 గ్రామ సచివాలయంలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధాకర్ హాజరయ్యారు. సచివాల యం పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకా లు,లబ్ధివివరాలను తెలియజేశారు.గ్రామంలో ఏర్పా టు చేసిన బహిరంగసభ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ ప్రజలందరికీ మంచి చేశాడని, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.సచివాలయం పరిధిలో వివిధపథకాల ద్వారా రూ.26,86,87, 043 మొత్తాన్ని లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు.అనంతరం సంక్షేమ వివరాల బో ర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈఓఆర్డీ సందీప్, వైకేపీ ఏపీఎం వెంకటస్వామి, జేసీఎస్ మండ ల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్‌ఎం బాషా తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సిటీ: నూతనపల్లె గ్రామంలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగనే మళ్లీ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌తో పాటు, ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి, తరువాత సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 2019 ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామిలన్నింటినీ అమలు చేసిందని, సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. ఎలాంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీఅందిస్తున్నట్లు వివరించారు. నూతనపల్లె సచివాలయం పరిధిలో వివిధ పథకాల ద్వారా రూ.8,38,98,898 మొత్తాన్ని లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. ఈఓఆర్డీ అనురాధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మహబూబ్ బాషా, ఎంపీటీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బురాన్‌దొడ్డిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధాకర్ తదితరులు

ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

ఓర్వకల్లు : అర్హతగల ప్రతి పేద కుటుంబ సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హుసేనాపురం-1 సచివాలయ పరిధిలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు జీకే వెంగన్న, మాజీ సర్పంచు చిన్న అయ్యన్న, కొమ్ము లక్ష్మన్న, వెంకటరమణ, న్యామతుల్లా, జాకీర్‌హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థికాభివృద్ధి

పాణ్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించారని ఎంపీపీ ఉసేన్‌బీ అన్నారు. బుధవారం పాణ్యంలోని సచివాలయం-4పరిధిలో పల్లెకు పోదాం, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దస్తగిరి, కో- ఆప్షన్ సభ్యులు జాకీర్ హుసేన్, మండల కన్వీనర్ కరుణాకర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుమంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కల్లూరు: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఈఎంఓ ప్రమీలాదేవి ప్రజలకు సూచించారు. బుధవారం కల్లూరు అర్బన్ పరిధి యూపీహెచ్‌సీ, లక్ష్మీపురం సచివాలయం పరిధిలో న్యుమోనియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వాతావరణ మార్పులతో చలి ఎక్కువగా ఉన్నందున్న చిన్న పిల్లలలో శ్వాస కోశ వ్యాధులు అధికమయ్యే ప్రమాదం ఉందన్నారు. న్యుమోనియా లక్షణాలు, నివారణోపాయలపై పిల్లల తల్లులకు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి మంజూరు



సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్

కర్నూలు సిటీ: సి.బెళగల్ మండలం చింతమానుపల్లె గ్రామానికి చెందిన హోసూరు మంజులకు అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుంచి రూ.3లక్షలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు బుధవారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ గార్లేయపురంలో బాధితులకు మంజూరు పత్రాన్ని అందజేశారు.కర్నూలు ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం

కర్నూలు కల్చరల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దీంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కర్నూలు నగర పాలక సంస్థ మేయర్ బీవై రామయ్య అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని బళ్లారి చౌరస్తాలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో మేయర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామి దీక్షా స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయం ఈఓ దినేష్,అర్చకులు మనోహర్ శర్మ, శ్యామ్ సుందర్, శ్రీకాంత్ నాయుడు, రవి, సోమన్న, హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- మరోసారి వైఎస్ జగన్‌ను గెలిపించుకుందాం
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి
- 34వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారనిని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ పథకాలు అందిస్తున్న ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం కల్లూరు అర్బన్ 34వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంపత్ నగర్ వార్డు సచివాలయంలో 33 రకాల సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం జగన సుపరిపాలన అందిస్తున్నారన్నారు. 2019 ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారన్నారు. దీనిని ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, తిప్పి కొట్టాలని ప్రజలను కోరారు. అనంతరం బళ్లారి చౌరస్తాలో జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కల్లూరు అర్బన్ క్లస్టర్-2 అధ్యక్షుడు (కార్పొరేటర్) శ్రీనివాసులు, కల్లూరు అర్బన్ జేసీఎస్ ఇన్‌చార్జ్ ఎ.హనుమంతురెడ్డి, కార్పొరేటర్లు వెంకటేశ్వర్లు, సుదర్శన్‌రెడ్డి, నారాయణ రెడ్డి, శ్వేతారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి, నాయకులు రంగప్ప, హనుమంతయ్య, తిరుపాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్లు దుర్గప్రసాద్, నాగేష్, రాజేశ్వరి, గృహసారథులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

గడివేముల:జగనన్న పాలన స్వర్ణయుగమని, రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరిచిన ఘనత ఆయనకే దక్కిందని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.బీ చంద్రశేఖర రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బూజునూరు సచివాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన), పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములమ్మ, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘు మాధవ రెడ్డి, దేశం నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు

అన్ని వర్గాలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హత ఉంటే ఇంటివద్దకే పథకాలు
- పెనరవాయిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

గడివేముల: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకూ మేలు చేకూర్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెసరవాయి గ్రామంలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, లబ్ధిదారులకు బుక్‌లేట్‌ను అందజేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రతి గడప వద్ద ఆత్మీయ స్వాగతం లభించింది. గ్రామంలో జలజీవన్ మిషన్ కింద రూ.30.80 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి పైపు లైన్ ప్రారంభించారు. దీంతో గత కొన్ని ఏళ్ల నుంచి తాగునీటి సమస్యతో బాధపడుతున్న కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదప్రజల అభ్యున్నతి కోసం వినూత్నమైన సంక్షేమ పథకాలు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నట్లు చెప్పారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు మూల ఏసేపు, మిద్దె ప్రసాద్, వెంకటరమణ, పెద్ద వెంకట సుబ్బయ్యలు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీలో గ్రామంలో క్రియాశీలకంగా ఉన్న కార్యకర్తలు చేరడంతో పార్టీ మనగడ కరువైంది. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, నంద్యాల జిల్లా వ్యవసాయ విభాగం అధ్యక్షుడు శిరుప శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, సింగిల్ విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పుల్లయ్య, సర్పంచ్ శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ వెలుగులు



గార్లేయపురంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సుధాకర్, ఎంపీపీ తదితరులు

కర్నూలు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో ఇంటింటా సంక్షేమ వెలుగులు నిండాయని ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్ అన్నారు. కర్నూలు రూరల్ మండల పరిధిలోని గార్గేయపురంలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం కొనసాగింది. నాలుగో రోజు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌లను అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తేదీలను ప్రకటించి అమలు చేస్తున్నామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయ భవనాలు, విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇంటింటికీ తాగు నీటి కుళాయిలను ఏర్పాటు చేసే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కాలనీల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ సోమేశ్వరమ్మ, ఎంపీటీసీ జ్యోతిలత, నాయకులు వాసు, యేసేపు, సురేష్, రామకృష్ణ, శేఖర్, శీను, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు గొల్లలదొడ్డిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

సి.బెళగల్: మండల పరిధిలోని గొల్లలదొడ్డి గ్రామ సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి బుధవారం తెలిపారు. గ్రామ సచివాలయంలో ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరవుతారని తెలిపారు. గ్రామ ప్రజలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రోగులకు మరింత మెరుగ్గా వైద్యసేవలు



బయోకెమిస్ట్రీ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి, పి. సుధాకర్ తదితరులు

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మరింత సౌకర్యవంతమైన వైద్యసేవలు అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. వెంకటరంగారెడ్డి, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుధాకర్ చెప్పారు. బుధవారం ఆసుపత్రిలోని నూతన డయాగ్నోస్టిక్ బ్లాక్‌లో బయోకెమిస్ట్రీ ల్యాబ్‌ను వారు ప్రారంభించారు. రోగులు పెరుగుతున్న నేపథ్యంలో వారికి అత్యున్నత ప్రమాణాలతో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోగుల సంరక్షణ, అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఓపీడీ, ఐపీ విభాగంలో ఆటోమేటెడ్ పరికరాలతో పనిచేయగలిగిన బయోకెమిస్ట్రీ టెస్టింగ్ ప్యానెల్, సెమి ఆటో అనలైజర్ యంత్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సి. ప్రభాకర్‌రెడ్డి, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, బయోకెమిస్ట్రీ హెచ్ఓడి డాక్టర్ పద్మ విజయశ్రీ, ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శివబాల నాగాంజన్, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ సునీల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు వివరాలను సరిచూసుకోండి



బ్రాహ్మణదొడ్డిలో రైతులకు పంట నమోదు రసీదులను అందజేస్తున్న ఏఓ మల్లేష్‌కుమార్

సి.బెళగల్: మండల రైతాంగం 2023 ఖరీఫ్ సీజన్‌లో పంట నమోదు చేసుకున్న వివరాలను సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) మల్లేష్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని మారందొడ్డి, బ్రాహ్మణదొడ్డి, సంగాల గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాల సచివాలయాల్లో, ఆర్బీకేలలో ప్రదర్శనకు ఉంచిన ఖరీఫ్ సీజన్ పంట నమోదు జాబితాలను పరిశీలించారు. రైతులకు పంట నమోదు రసీదులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. మండలంలో రైతులు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ సాగుచేసిన పంటల వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ జాబితాలను ఆయా గ్రామాల సచివాలయాల్లో, ఆర్బీకేలలో ప్రదర్శించామని, రైతులు సరి చూసుకుని, వ్యవసాయ సిబ్బంది నుంచి రసీదులను పొందాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాలలోని ఆర్బీకేలను ఏఓ తనిఖీ చేసి రికార్డులను, ఎరువులు, మందుల నిల్వలను పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఎంపీఈఓలు, వ్యవసాయ సహాయకులు వెంట ఉన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం



పుస్తక ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈఓ జ్యోతి

సి.బెళగల్: విద్యార్థులు, యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పొందాలని ఎంఈఓ జ్యోతి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శనను లైబ్రేరియన్ వెంకటరమణ ఏర్పాటు చేశారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ, ఈఓఆర్డీ సందీప్ గ్రంథాలయాల వ్యవస్థ, సేవలపై ప్రసంగించారు. అందుబాటులో ఉన్న పుస్తకాల వివరాలను నసీమాబీ పాఠకులకు వివరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

స్థాయి మరచి మాట్లాడితే సహించం



మాట్లాడుతున్న పెసరవాయి వైఎస్సార్‌సీపీ నాయకులు

గడివేముల: టీడీపీ నాయకులు స్థాయిని మరచి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై విమర్శలు చేస్తే సహించమని వైఎస్సార్‌సీపీ నాయకులు ద్వారం శ్రీకాంత్ రెడ్డి, శిరుప శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పెసరవాయిలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాటసాని ప్రత్యేక చొరవతోనే పెసరవాయి అభివృద్ధి, సంక్షేమ సంక్షేమ పథంలో పరుగులు పెడుతోందన్నారు. ఈ పురోగతిని చూసి టీడీపీ కార్యకర్తలు సైతం కాటసానికి మద్దతు తెలుపుతున్నారన్నారు. అయితే టీడీపీ వర్గీయులు అభివృద్ధి నిరోధకులుగా మారి విషం చిమ్మడం దారుణమని విమర్శించారు. ఈనెల 14న గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన నేపథ్యంలో టీడీపీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

నేడు ఎల్‌కే తండాలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

గడివేముల: మండల పరిధిలోని ఎల్‌కే తండాలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప బుధవారం తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఉదయం గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తారని వెల్లడించారు.

విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించాలి



గూడూరులో విద్యార్థులతో మాట్లడుతున్న డీఈఓ రంగారెడ్డి

గూడూరు రూరల్: విద్యార్థుల చదువులపై ఉపాధ్యాయులు దృష్టి సారించి రీడింగ్, రైటింగ్ స్కిల్స్ మెరుగుపడేలా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి పేర్కొన్నారు. గూడూరులోని ప్రభుత్వ డిపెప్, జ్యోతి ప్రైవేట్ పాఠశాలలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల వర్క్‌బుక్స్, నోట్ బుక్స్‌ను పరిశీలించిన ఆయన తప్పనిసరిగా టీచర్లు కరెక్షన్ చేయాలని నిర్లక్ష్యం చూపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి తరగతి గదులు ఉండాలని, రేకుల షెడ్లలో తరగతులను నిర్వహించరాదన్నారు. క్వాలిఫైడ్ టీచర్లు మాత్రమే పిల్లలకు చదువును నేర్పించాలని, టాయిలెట్లు ఉండాలని, అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఈఓలు ప్రతి రోజు పాఠశాలలను సందర్శించాలని, ఏవైనా లోటు పాట్లు ఉంటే తన దృష్టికి తీసుకునిరావాన్నారు. ఎంఈఓ సునీలమ్మ వెంట ఉన్నారు.